# Seventh Roundtable Meeting of ASEAN-India Network of Think Tanks

May 13, 2022

## ఆసియాన్-భారత్ నిపుణుల బృంద సంస్థ (థింక్ ట్యాంక్)ల నెట్‌వర్క్ ఏడవ రౌండ్‌టేబుల్ సమావేశం

మే 13, 2022

1. ఆసియాన్-భారత్ థింక్ ట్యాంకుల నెట్‌వర్క్ (ఏఐఎన్‌టీటీ) యొక్క 7వ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని 2022 మే 12-13 తేదీల్లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) హైబ్రిడ్ విధానంలో నిర్వహించింది. న్యూఢిల్లీలోని ఆర్ఐఎస్ వద్దనున్న ఆసియాన్-భారత్ సెంటర్ మరియు కంబోడియన్ ఇనిస్టిట్యూట్ ఫర్ కోఆపరేషన్ అండ్ పీస్ (సీఐపీపీ) భాగస్వామ్యంతో ఎంఈఏ దీన్ని నిర్వహించింది.

2. భారత విదేశీ వ్యవహారాలు మరియు విద్యా శాఖ సహాయ మంత్రి (ఎంఓఎస్) డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్ అలాగే కింగ్‌డమ్ ఆఫ్ కాంబోడియా విదేశ వ్యవహారాలు మరియు అంతర్జాతీయ సహకార శాఖ మంత్రి డా. కుంగ్ ఫోక్, 7వ ఏఐఎన్‌టీటీని సంయుక్తంగా ప్రారంభించారు. ఆసియాన్ సభ్య దేశాల నుండి సీనియర్ అధికారులు, సమావేశ నాయకులు / తమ ప్రతినిధులు మరియు రాయబారులు కూడా ఈ సెషన్‌లో పాల్గొన్నారు. ఆరోగ్యం, వ్యాక్సిన్లు, వాతావరణ మార్పులు (క్లైమేట్ ఛేంజ్) మరియు సరఫరా వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడం వంటి రంగాల్లో ఆసియాన్-భారత్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కంబోడియా మంత్రి ఫోక్ తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. కరోనా మహమ్మారి తదనంతర ఆర్థిక రికవరీలో ఆసియాన్-భారత్ సహకారానికి ప్రధానమైన ఎజెండా అంశాలుగా ఆరోగ్య భద్రత, డిజిటల్ భాగస్వామ్యాలు మరియు పర్యావరణహిత ఇంకా సుస్థిర రివవరీలో సహకారం యొక్క ప్రాధాన్యతను ఎంఓఎస్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు.

3. అన్ని ఆసియాన్ సభ్య దేశాలు మరియు భారత్‌కు చెందిన వక్తలు ఈ రెండు రోజుల కార్యక్రమంలో 'కోవిడ్-19 తదనంతర రికవరీ: ఆసియాన్-భారత్ భాగస్వామ్యానికి సంబంధించి ప్రాంతీయ సహకార ఎజెండా' అనే థీమ్ కేంద్రకంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సుస్థిరమైన రికవరీ, ఆరోగ్య రంగంలో సహకారం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డీజీలు), లఘు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈలు), కనెక్టివిటీ మరియు సరఫరా వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడం వంటి అనేక అంశాలపై వక్తలు చర్చించారు. ప్రపంచ ఆర్థిక స్వరూపంలో మార్పుల నేపథ్యంలో, భారత్ మరియు ఆసియాన్ మధ్య

బంధాన్ని బలోపేతం చేయడం మరియు భాగస్వామ్య అవకాశాలను గుర్తించేందుకు, స్కాలర్లు, విద్యావేత్తలు మరియు థింక్ ట్యాంక్‌లు కొత్త ఐడియాలను అందించాయి.

4. థింక్ ట్యాంకులు, పాలసీ రూపకర్తలు, స్కాలర్లు, మీడియా మరియు వ్యాపార ప్రతినిధులతో కూడిన ఆసియాన్-భారత్ రౌండ్‌టేబుల్ అనేది 2009లో థాయ్‌లాండ్‌లో జరిగిన 7వ ఆసియాన్-భారత్ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేయబడింది. సహకారానికి సంబంధించిన భవిష్యత్తు దిశానిర్దేశంపై ప్రభుత్వాలకు విధానపరంగా తగిన సూచనలు, సలహాలను అందించడం ఈ రౌండ్‌టేబుల్ లక్ష్యం. ఈ ఫోరమ్ ఒక అత్యుత్తమమైన రీసెర్చ్ ప్లాట్‌ఫామ్‌గా సేవలందిస్తోంది అలాగే ఆసియాన్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి దీర్ఘకాలిక దృక్పథాలను అందిస్తోంది. ఏఐఎన్‌టీటీ యొక్క చివరి ఆరు రౌండ్‌టేబుల్స్, న్యూఢిల్లీ (2012 సంవత్సరంలో), వియంటియాన్ (2013), హనోయ్ (2014), కౌలాలంపూర్ (2015), జకార్తా (2018) మరియు బ్యాంకాక్ (2020)లో వరుసగా నిర్వహించబడ్డాయి.

**న్యూఢిల్లీ**
**మే 13, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.